# 2. భారత ఆర్థిక వ్యవస్థలో సమస్యలు.

1. భారత్‌ను పీడిస్తున్న ఆర్థిక సమస్యలు **పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రాంతీయ అసమానతలు, సామాజిక అవస్థాపనా సౌకర్యాలు.**
2. ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిని **పేదరికం** అంటారు.
3. **పేదరికం** భారత ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రధాన సమస్య.
4. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు **IRDP, JRY, NREP, RLEGP, JGSY.**
5. 1993వ సంవత్సరం ప్రకారం భారత దేశంలో సగటు ఆయుఃప్రమాణము 60.8 **సం.**
6. 1993 ప్రకారం సగటు ఆయుఃప్రమాణము ఎక్కువగా గల దేశం **సింగపూర్.**
7. **మహల్ నోబిస్** కమిటీ ఆదాయం, పంపిణీ జీవనస్థాయిల గురించి నివేదించెను.
8. జాతీయాదాయం పెరిగితే ప్రజల **జీవన ప్రమాణము** పెరుగుతుంది.
9. జాతీయ ఆదాయం/జనాభా = **తలసరి ఆదాయం.**
10. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారము 1995వ సంవత్సరంలో భారతదేశ తలసరి ఆదాయం **340** డాలర్లు.
11. ఉన్నత ఆదాయ దేశాలు **అమెరికా, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్** మొ. వి.
12. మధ్య ఆదాయ దేశాలు **ఇరాక్, మలేషియా, కొరియా, సౌదీ అరేబియా** మొ.వి.
13. తక్కువ ఆదాయ దేశాలు **భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, సోమాలియా** మొ.వి.
14. ఆర్థికాభివృద్ధి/వ్యవసాయాభివృద్ధి సూచిక ఆధారంగా **పంజాబ్** ప్రథమ స్థానం.
15. పారిశ్రామికాభివృద్ధి సూచిక ఆధారంగా **మహారాష్ట్ర** ప్రథమ స్థానంలో ఉంది.
16. తెలంగాణా, రాయలసీమలలోని వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రాంతీయ ప్రణాళికలను అవలంబించిన సం. 1970.
17. ప్రాథమిక విద్యలో ప్రపంచంలో భారతదేశం **రెండవ** స్థానంలో కలదు.
18. 2001 జనాభా లెక్కల ప్రకారం భారత దేశ అక్షరాస్యత రేటు 65.38%.
19. అధిక వయోజన అక్షరాస్యత గల దేశం **కొరియా.**
20. గృహావసరాలకు తీర్చడం కొరకు అమలులో ఉన్న పథకాలు **ఇందిరా ఆవాస్ యోజన, అర్బన్ బేసిక్ సర్వీసెస్.**
21. ప్రపంచ అభివృద్ధి నివేదికను సమర్పించిన సంవత్సరం **1997.**
22. అందరికి ఆరోగ్యం అన్న పథకం **అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం**గా మారింది.
23. మానవాభివృద్ధి సూచిక (H.D.I) ను తెలిపిన ఆర్థిక శాస్త్రవేత్త **అమర్త్య సేన్.**
24. **J.M. కీన్స్** అనే ఆర్థికవేత్త ఇచ్ఛాపూర్వక, అనిచ్ఛాపూర్వక, నిరుద్యోగాల మధ్య భేదాన్ని మొదటగా గుర్తించెను.
25. ప్రచ్ఛన్న నిరుద్యోగం ఎక్కువగా **వ్యవసాయ** రంగంలో కన్పిస్తుంది.
26. వాడుకలో వున్న వేతనాలకు ఉద్యోగాలు లభించని స్థితి **అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం** .
27. లాభదాయకమైన ఉపాధి కలిగిన వ్యక్తులు తమ పూర్తి శక్తి మేరకు పనిచేయని స్థితిని **ప్రచ్ఛన్న నిరుద్యోగం** అంటారు.
28. **ప్రచ్ఛన్న** నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం.
29. **అల్ప ఉపాధి** అంటే ప్రామాణిక పనిగంటల కంటే తక్కువ పని చేయటం.
30. ఉపాధిని పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు RWP, MFALS, SFDA, NREP.
31. ఎక్కువ ఉపాధి కల్పనా కార్యక్రమాలు **గ్రామీణ** ప్రాంతాల ప్రజలకు సంబంధించినవి.
32. **ద్రవ్యోల్బణం** అంటే నిరంతరం ధరల స్థాయి పెరగడం, డబ్బు విలువ పతనంతో కూడిన స్థితి.
33. ద్రవ్యోల్బణం **పేదవారి** మీద అధికంగా ప్రభావం చూపుతుంది.
34. పెట్టుబడి వ్యయం పెరగడంవల్ల ధరలు పెరిగితే దానిని **డిమాండ్ పుల్** ద్రవ్యోల్బణం అంటారు.
35. ఉత్పాదక వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరల స్థాయి పెరిగితే దానిని **కాస్ట్–పుష్** ద్రవ్యోల్బణం అంటారు.
36. ప్రాథమిక, ద్వితీయ రంగాల మధ్యగల సంబంధాలవల్ల ధరల స్థాయి పెరగడమే **నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం.**
37. భారతదేశంలో **డిమాండ్ పుల్** ద్రవ్యోల్బణం కలదు.
38. నిర్మాణ సంబంధమయిన ద్రవ్యోల్బణము **లాటిన్ అమెరికా** లో కలదు.
39. బ్యాంకులు, భీమా సంస్థలు **ప్రభుత్వ** రంగంలో ఉన్నాయి.
40. డాలర్ **అమెరికా** దేశానికి చెందిన కరెన్సీ.
41. నీటి పారుదల పథకాలు – (CAD) **భారీ, మధ్య తరహా, చిన్నతరహా ప్రాజెక్టులు.**
42. అన్ని కాలాలలో పండేపంట **మొక్క జొన్న** .
43. **CAD** : కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్
44. **HDI** : Human Development Index – మానవాభివృద్ధి సూచిక.



**పేదరికం**




**నిరుద్యోగం**




**అమెరికా డాలరు**



**డాలరు గుర్తు**



**రూపాయి గుర్తు**



**ఇటలీ లీరా గుర్తు**



J.M.కీన్స్

K. S. BOOKS BY K. SURESH - 9441775926

45. **NREP** : National Rural Employment Programme
జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం.
46. **IRDP** : Integrated Rural Development Programme
సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమము.
47. **RWP** : Rural Works Programme – గ్రామీణ పనుల కార్యక్రమం.
48. **JGSY** : Jawahar Grama Samruddhi Yojana
జవహర్ గ్రామ సమృద్ధి యోజన.
48. **SGSY** : Swarna Jayanthi Grama Samruddhi Yojana
స్వర్ణ జయంతి గ్రామ సమృద్ధి యోజన.
50. **IAY** : Indira Avas Yojana – ఇందిరా అవాస్ యోజన.
51. **UBS** : Urban Basic Services – అర్బన్ బేసిక్ సర్వీసెస్.
52. **GNP** : Gross National Product – స్థూల జాతీయోత్పత్తి.
53. **NNP** : Net National Product – నికర జాతీయోత్పత్తి.
54. **JRY** : Jawahar Rojgar Yojana – జవహార్ రోజ్‌గార్ యోజన.
55. **SFDA** : Small Farmers Development Agency
చిన్న రైతుల అభివృద్ధి సంస్థ.
56. **MFALS** : **Marginal Farmers and Agricultural Labours Scheme**
: సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల పథకం
57. **RLEGP** : Rural Labor Employment Guarantee Programme
: గ్రామీణ కార్మిక ఉపాధి కల్పనా కార్యక్రమము.










**ప్రశ్నలు – జవాబులు**

**1. పేదరికం అనగానేమి?**

జ. **పేదరికం:** ప్రజలు తమ కనీస అవసరాలను కూడా తీర్చుకోలేని స్థితిని పేదరికం అంటారు.

**2. ద్రవ్యోల్బణం అనగానేమి? అవి ఎన్ని రకాలు?**

జ. **ద్రవ్యోల్బణం:** ధరల స్థాయిలో పెరుగుదల, డబ్బు విలువ పతనంతో కూడిన స్థితిని ద్రవ్యోల్బణం అంటారు.
ద్రవ్యోల్బణాలు మూడు రకాలు. అవి 1. డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం.
2. కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం.
3. నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం.




**డిమాండుపుల్ ద్రవ్యోల్బణం:**

1. పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండ్ నిరంతరాయంగా పెరుగుతుంది.
2. దీనినే డిమాండుపుల్ ద్రవ్యోల్బణం అంటారు.
3. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ ద్రవ్యోల్బణం ఉంటుంది.
4. భారతదేశానికి డిమాండుపుల్ ద్రవ్యోల్బణం వర్తిస్తుంది.

**కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం:**

1. వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరల స్థాయి పెరిగితే దానిని కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణం అంటారు.
2. ఉద్యోగులు ఎక్కువ జీతాలను డిమాండ్ చేయడం.
3. యజమానులు లాభాలను పెంచుకోవాలనుకోవడం.
4. దిగుమతుల ధరల పెరుగుదల కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణానికి కారణాలు.




**నిర్మాణ సంబధ ద్రవ్యోల్బణం:**

1. ప్రాథమిక, ద్వితీయ రంగాల మధ్య గల సంబంధాల వల్ల ధరల స్థాయి పెరగడమే నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం.
2. లాటిన్ అమెరికా దేశాలలో ఈస్థితి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.


పేద పిల్లలు

**3. తలసరి ఆదాయ భావనను నిర్వచింపుము?**

జ. **తలసరి ఆదాయము:**

1. జాతీయ ఆదాయాన్ని జనాభాతో భాగిస్తే వచ్చేదే తలసరి ఆదాయం.
2. జాతీయ ఆదాయం/జనాభా=తలసరి ఆదాయం

**4. దారిద్ర్యరేఖ అనగానేమి ?**

జ. **దారిద్ర్యరేఖ:** కనీస పరిమాణంలో నిత్యావసర వస్తువుల వినియోగాన్ని తెలిపేదానిని దారిద్ర్యరేఖ అంటారు.

**5. సాపేక్ష పేదరికం అనగానేమి ?**

జ. **సాపేక్ష పేదరికం :** ఐదు నుండి పది శాతం వరకు ప్రజల జనాభా ఆదాయ స్థాయిలను అట్టడుగు వర్గములోని ఐదు నుండి పది శాతం వరకు జనాభా ఆదాస్థాయిలలో పోల్చి తెలిపితే దానిని సాపేక్ష పేదరికం అంటారు.



ఇటలీ లీరా

K. S. BOOKS BY K. SURESH - 9441775926

**6. ఆదాయంలోను, సంపదలోనూ అసమానతలకు ప్రధాన కారణం వివరించండి?**

జ. 1.ఆస్తిహక్కు ఆదాయ అసమానతలకు ప్రధాన కారణం.
2. విద్యాస్థాయిలో తేడాలు.
3. శక్తి సామర్థ్యాలలో తేడాలు.
4. అవకాశాలలో తేడాలు.



**ఇథియోపియా & సోమాలియా**

**7. మానవాభివృద్ధి సూచిక అనగానేమి?**

జ. **మానవాభివృద్ధి సూచిక :** జీవన ప్రమాణం, ఆరోగ్యస్థాయి, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, తలసరి ఆదాయంలతో కూడిన మిశ్రమ సూచికను మానవాభివృద్ధి సూచిక అంటారు. దీనిని అమర్త్యసేన్ తెలిపెను.




**7. ప్రభుత్వం చేపట్టిన పేదరిక నిర్మూలనా పథకాలు ఏవి ?**

జ. **పేదరిక నిర్మూలనా పథకాలు**
1. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము.
2. జాతీయ గ్రామీణ ఉపాధి పథకము.
3. గ్రామీణ కార్మిక ఉపాధి పథకము.
4. జవహర్ గ్రామ సమృద్ధి యోజన.


**పేదరికం**

**8. ఉపాధిని పెంచడానికి భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలేవి?**

జ. **భారత ప్రభుత్వం చేపట్టిన ఉపాధి – కార్యక్రమాలు**
1. గ్రామీణ పనుల కార్యక్రమం.
2. సన్నకారు రైతుల, రైతు కూలీల పథకం.
3. చిన్న రైతుల అభివృద్ధి పథకం.
4. స్వయం ఉపాధి పథకాలు
5. పనికి ఆహార పథకము.

**9. నిరుద్యోగాల మధ్య తేడాల్ని వివరించండి.**

జ. **వివిధ రకాల నిరుద్యోగాలు:**

**1. అనిచ్ఛాక పూర్వక నిరుద్యోగం:**
1. అప్పుడున్న వేతన రేటుకు పని చేయడానికి సిద్ధంగా వున్నప్పటికీ పని లభించని స్థితిని అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం అంటారు.
2. ఇది వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉంటుంది.


J.M. Keynes
నిరుద్యోగాల మధ్య తేడాల్ని వివరించెను

**2. ఇచ్ఛాపూర్వక/స్వంచ్ఛంద నిరుద్యోగం:**
1. అప్పుడున్న వేతన రేటుకు పని లభించినప్పటికీ పని చేయడానికి సిద్ధంగాలేని స్థితిని ఇచ్ఛాపూర్వక /స్వంచ్ఛంద నిరుద్యోగం అంటారు.
2. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో ఉంటుంది.

**3. ప్రచ్ఛన్న నిరుద్యోగం:**
1. పూర్తి శక్తి మేరకు పనిచేయని స్థితినే ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు.
2. భారతదేశంలో వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం కలదు.
3. వీరిని పనిలో నుండి తొలగించినా ఉత్పత్తిలో మార్పు ఉండదు.
4. ప్రచ్ఛన్న నిరుద్యోగంలో ఉపాంత ఉత్పత్తి శూన్యంగా ఉంటుంది.




**10. తక్కువ అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య భేదాలను గుర్తించండి?**

| తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు | అభివృద్ధి చెందిన దేశాలు |
|---|---|
| 1. 765 డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం కలిగిన దేశాలు తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు.<br>2. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు ఉదాహరణ భారతదేశం, పాకిస్తాన్, సోమాలియా, చైనా, శ్రీలంక.<br>3. ఈ దేశాల ప్రదాన వృత్తి వ్యవసాయం.<br>4.పెట్టుబడులు తక్కువ.<br>5. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది ఉండదు.<br>6. నిరుద్యోగం ఎక్కువ.<br>7. పేదరికం ఎక్కువ.<br>8. జీవన ప్రమాణ స్థాయి తక్కువ.<br>9. అక్షరాస్యత తక్కువ. | 1. 9386 డాలర్ల కంటే ఎక్కువ తలసరి ఆదాయం కలిగిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు.<br>2. అభివృద్ధి చెందిన దేశాలకు ఉదాహరణ అమెరికా, జపాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా.<br>3. ఇవి పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉంటాయి.<br>4. పెట్టుబడులు ఎక్కువ.<br>5. విద్య, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిఉంటుంది.<br>6. నిరుద్యోగం తక్కువ.<br>7. పేదరికం తక్కువ.<br>7. జీవన ప్రమాణ స్థాయి ఎక్కువ.<br>8. అక్షరాస్యత ఎక్కువ. |

K. S. BOOKS BY K. SURESH
9441775926

**11. ప్రాంతీయ అసమానతలు / ప్రాంతీయ వ్యత్యాసాలకు కారణాలేవి?**

**జ. ప్రాంతీయ అసమానతలు**

1. ఏ దేశంలోనైనా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెంది ఉండవు.
2. కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది ఉంటాయి.
3. కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉంటాయి .
4. దీనినే ప్రాంతీయ అసమానతలు అంటారు.

**ప్రాంతీయ అసమానతలకు గల కారణాలు:**

ప్రాంతీయ అసమానతలకు రెండు కారణాలు గలవు. అవి.

I. సహజ కారణాలు. II. చారిత్రక కారణాలు

**I. సహజ కారణాలు:**

1. **భౌగోళిక కారణాలు:**
   కొండలు, లోయలు వాటి వల్ల ప్రాంతీయ అసమానతలు సంభవించవచ్చు.
2. **శీతోష్ణ పరిస్థితులు:**
   వర్షపాతం, వాతావరణం అనుకూలంగా లేనందున కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందవు.
3. **పారిశ్రామిక కేంద్రీకరణ:**
   పరిశ్రమలన్నీ కేంద్రీకృతం అయిన ప్రాంతం అభివృద్ధి చెంది ఉంటుంది. లేనివి వెనుకబడి ఉంటాయి.
4. **అవస్థాపనా సౌకర్యాల కొరత:**
   రోడ్లు, విద్యుత్, నీటిపారుదల వసతులు లేక కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉంటాయి.
5. **సహజ వనరుల కొరత :**
   సహజ వనరుల కొరత వలన కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉంటాయి.

**II. చారిత్రక కారణాలు:**

1. భారతదేశంలో బ్రిటిషు పాలకుల విధానాల వల్ల అసమానతలు కలవు.
2. ముంబాయి, చెన్నై, కోల్ కత్తా వంటి కొన్ని పట్టణాలను మాత్రమే బ్రిటిషువారు అభివృద్ధి పరిచారు.

**12. ప్రాంతీయ వ్యత్యాసాలను తెలియజేసే సూచికలు ఏవి?**

**ప్రాంతీయ వ్యత్యాసాలను తెలియజేసే సూచికలు:**

1. తలసరి ఆదాయం.
2. పారిశ్రామికాభివృద్ధి రేటు.
3. వ్యవసాయాభివృద్ధి రేటు.
4. అవస్థాపనా సౌకర్యాల ఏర్పాటు.
5. సామాజికాభివృద్ధి,
6. సహజ వనరుల లభ్యత.

**13. భారత ఆర్థిక విధానంలో వుండే ప్రధానమైన సమస్యలేవో వివరించండి?**

**జ) భారత ఆర్థిక విధానంలో ఉండే ప్రధాన సమస్యలు:**

1. **జనాభా పెరుగుదల :**
   2001లో భారత జనాభా 102.7 కోట్లు.
   2011 లో భారత జనాభా 121 కోట్లు.
   ప్రతి ఏటా జనాభా 2.4% చొప్పున పెరుగుతూనే వుంది.
2. **నిరక్షరాస్యత :**
   మనదేశంలో 36.4% మంది నిరక్షరాస్యులు కలరు.
   పురుషులకంటే స్త్రీలలో నిరక్షరాస్యత ఎక్కువ.
3. **పేదరికం:**
   మనదేశంలో సాపేక్ష పేదరికం ఎక్కువగా ఉంది.
4. **నిరుద్యోగం :**
   గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం ఎక్కువగా వుంది.
5. **ద్రవ్యోల్బణం:**
   మనదేశంలో వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి.
6. **ప్రాంతీయ అంతరాలు:**
   భారతదేశంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందలేదు. కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది మరికొన్ని వెనుకబడి వున్నాయి.






కొండలు, లోయలు






బ్రిటిష్ వారు వలసల స్థాపన



ద్రవ్యోల్బణం

| Country | HDI Rank[1] | |
|---|---|---|
| | 2000 | 2005 |
| Norway | 1 | 2 |
| Australia | 5 | 3 |
| Sri Lanka | 89 | 99 |
| China | 96 | 81 |
| Indonesia | 110 | 107 |
| **India** | **124** | **128** |
| Pakistan | 138 | 136 |
| Bangladesh | 145 | 140 |
| Nepal | 142 | 142 |
| Mozambique | 170 | 172 |
| Niger | 172 | 174 |

మానవాభివృద్ధి సూచిక